


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## గుంటూరు పల్నాడు

గురువారం 8 మే 2025 - పేజీలు 8






# గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ రేసులో సుఖవాసి..!



గుంటూరు జిల్లా రాజకీయాలు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా ఎదిగి, ఒదిగిన నేతల్లో సుఖవాసి శ్రీనివాస రావు ఒకరు. పార్టీకి ఆపద కాలంలో వెన్ను దన్నుగా నిలిచారు. తెదేపాలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఎన్నో ఆటంకాలు, ఇబ్బందులు , ఎదురైనా ఇప్పటివరకు అదే పార్టీలో నీతి, నిజాయితీ, నిబద్ధ తతో కొనసాగుతున్నారు. గుంటూరు జిల్లా రాజకీయాల్లో మాజీ మంత్రి దివంగత నేత కోడెల శివప్రసాద్ కి.శిష్యుడుగా. మంచి గుర్తింపు ఉంది.ఇదిలా ఉండగా పార్టీకి కష్టపడి పని చేసే వారికి పదవులు వస్తాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ ఇటీవల కాలంలో పదేపదే కార్యకర్తలకు చెబుతున్నారు. ఈ తరుణంలో జిల్లా పార్టీలో మంచి అనుభవం, కష్టపడి పని చేసే తత్వం, కలుపుగో లుతనం పుష్కలంగా ఉన్న సుఖవాసి గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి కూడా వెళ్లినట్లు సమాచారం. మరో వారం రోజుల్లో మిర్చి యార్డ్ చైర్మన్ అభ్యర్థిని ఇంటికి చూసి అవకాశం ఉంది. దీనిపై తెదేపాలో ఉన్న అనేకమంది ద్వితీయ శ్రేణి నాయకుడు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ సుఖవాసి పేరును కూడా ప్రాధాన్యతలో పరిశీలిస్తున్నట్లు సమాచారం. పార్టీ సంక్షోభ సమయంలో కూడా ఆయన అండగా ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తో ఆయనకు సన్నిహిత సంబంధాలు కూడా చక్కగా ఉన్నాయి.వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సుఖవాసి ఎన్నో ఇబ్బందులు పడ్డారు. అయినా వెన్ను చూపక తెదేపా అభివృద్ధికి కట్టుబడి పని చేశారు..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ యార్డుల కమిటీల పునర్నియామక ప్రక్రియ ఊపందుకుంది. ఇందులో భాగంగా ఆసియాలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా గుర్తింపు పొందిన గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని టిడిపి అధిష్టానం ఎవరికి కట్టబెడుతుందనే ఉత్కంఠ గుంటూరు జిల్లా రాజకీయాల్లో కొనసాగుతోంది. ఈ పదవిపై పలువురు ఆసక్తి చూపుతున్నప్పటికీ, పార్టీ నిబద్ధతకు నిలువెత్తు ప్రతీకగా నిలిచిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు పేరు చైర్మన్ పదవి రేసులో ప్రముఖంగా వినిపిస్తుంది.

**సంక్షోభ సమయంలో పార్టీకి అండగా**

సుఖవాసి శ్రీనివాసరావు పేరు వినిపించడం వెనుక ఆయన పార్టీ కోసం చేసిన త్యాగాలు, సేవలు ప్రధాన కారణం. వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో టీడీపీకి ఎదురైన ఒడిదుడుకులు, నిర్బంధాలను ధైర్యంగా ఎదుర్కొని సుఖవాసి పూర్తిస్థాయిలో పార్టీ పక్షాన నిలిచారు. కార్యకర్తలకు ధైర్యాన్ని ఇవ్వటమే కాకుండా, పార్టీ సిద్ధాంతాలను సాధించడంలో ముందుండి నాయకత్వం వహించారు. ముఖ్యంగా, నియోజకవర్గాల స్థాయిలో అబ్జర్వర్ బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ కోసం అహర్నిశలు పనిచేశారు.

- **పార్టీకి అంకితభావంతో పని చేసే నేతగా గుర్తింపు**
- **కీలక బాధ్యత అప్పగించే యోచనలో టిడిపి అధిష్టానం**
- **దివంగత నేత కోడెల శిష్యుడుగా గుర్తింపు**
- **సుఖవాసి పేరును పరిశీలిస్తున్న అధినేత**

**రాజకీయాలలో కోడెల శివప్రసాద్ శిష్యునిగా..**

మాజీ స్పీకర్ దివంగత కోడెల శివప్రసాద్‌కు ముఖ్య అనుచరుడిగా సుఖవాసి గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. ఈ నేపథ్యంతో, ఆయనకు చైర్మన్ పదవి ఇవ్వాలన్న డిమాండ్ పార్టీ అంతర్గతంగానే కాకుండా , కార్యకర్తల్లోనూ గట్టిగా వినిపిస్తోంది.

**అధిష్టానం వైపు నుండి గ్రీన్ సిగ్నల్ !**

గుంటూరు జిల్లాకు చెందిన **మిగతా 3వ పేజీలో**

# కొత్త డిజైన్లతో శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం








**గుంటూరు జిల్లా నేటి విరపత్రిక సూర్య బ్యూరో**

శంకర్ విలాస్ రోడ్లు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ బుధవారం ఘనంగా జరిగింది. స్థానిక ఏ. సి కళాశాల ఎదురుగా డా. బి. ఆర్. అంబేద్కర్ భవన ప్రాంగణం వద్ద శంకర్ విలాస్ రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి చేపట్టిన శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి పర్యాటక, సాంస్కృతిక సినియాటోగ్రఫీ శాఖ మంత్రి

- **కేంద్రమంత్రి పెమ్మసాని, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**
- **త్వరలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తాం**
- **ట్రాఫిక్‌కి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం**
- **గుంటూరు ప్రజల చిరకాల కల నెరవేరుతోంది**

కందుల దుర్గేష్, శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, రాష్ట్ర మాదిగ వెల్ఫేర్, కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్ పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి, ఏ.పి రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ డెగల ప్రభాకర్, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు, గుంటూరు తూర్పు, పశ్చిమ, తాడికొండ, ప్రత్తిపాడు, వేమూరు, సత్తెనపల్లి నియోజకవర్గాల శాసన సభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్ , గల్లా మాధవి, తెనాలి శ్రావణ్ కుమార్, బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనంద బాబు , కన్నా లక్ష్మీ నారాయణ, **మిగతా 3వ పేజీలో**

## 374 అంశాలకు కౌన్సిల్ ఆమోదం

- సమస్యల పరిష్కారానికి వాట్సప్ సేవలు ఉపయోగించుకోండి
- ప్రోటోకాల్ అమలులో నిర్లక్ష్యం వద్దు
- అభివృద్ధికి సహకరించాలని సభ్యులకు మేయర్ విజ్ఞప్తి
- కౌన్సిల్ సభ్యుల ప్రశ్నలకు వ్రాతపూర్వక సమాధానాలు ఇవ్వండి : కమిషనర్‌కు మేయర్ సూచన





**నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నలు అడిగిన ప్రతి సభ్యునికి వ్రాతపూర్వక సమాధానాలు అధికారులు అందించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ఆదేశించారు. బుధవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో సాధారణ సమావేశం నగర మేయర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సమావేశంలో ఎజెండాలోని 30 ప్రశ్నలు, 104 ప్రతిపాదనలు, 240 ప్రియాంబుల్స్ మొత్తంగా 374 అంశాల పై సమగ్ర చర్చ జరిగి ఎజెండాని ఆమోదించడం జరిగిందన్నారు. సమావేశ మినిట్స్ ని ప్రత్యేకంగా నమోదు చేయాలని, సమావేశ అనంతరం మినిట్స్ ని సభ్యులకు అందించాలన్నారు. ప్రతి సభ్యునికి సమగ్ర సమాధానం, సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత అధికారుల పై ఉందన్నారు. నగరంలో జరిగే ప్రతి అధికారిక అభివృద్ధి పని శంకుస్తాపనలు, ప్రారంభోత్సవాలకు స్థానిక కార్పొరేటర్ తో పాటు, శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులకు ఆహ్వానం తెలియచేయాలని అధికారులను ఆదేశించారు. గుంటూరు నగర సంగ్రాభివృద్ధికి స్థానిక శాసన సభ్యులు, కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నగరంలోని డివిజన్లలో స్థానిక సమస్యల పరిష్కారానికి డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి, స్థానిక సమస్యలను కార్పొరేటర్లు గ్రూప్ లో పోస్ట్ చేయ వచ్చని, అధికారులు సంబంధిత సమస్యల పరిష్కార చర్యలను కూడా గ్రూప్ లోనే తెలియ చేయవచ్చునన్నారు. సమావేశం నందు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు నాజీ అహ్మద్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవి, ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు, అదనపు కమిషనర్ చల్లా ఓబులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారికి శంకుస్థాపన



**రాజుపాలెం మేజర్ న్యూస్ :** గుంటూరు నుండి పలనాడు ప్రాంతాన్ని కలిపి పేరేచర్ల కొండమోడు జాతీయ రహదారికి స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, ఎంపీ శ్రీకృష్ణదేవ రాయలు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ లు బుధవారం రెడ్డిగూడెం గ్రామంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కన్న లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రూ 881.61 కోట్లతో నాలుగు వరుసల రహదారిని నిర్మిస్తున్నామని తెలిపారు. పేరేచర్ల–కొండమూడు రహదారి ఇప్పుడు ఏడు నుంచి పది మీటర్ల వరకు ఉండగా తాజాగా నిర్మించే నాలుగు వరుసల రహదారి 22.5 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తారని తెలిపారు. కొండమోడు పేరేచర్ల రహదారిపై ప్రమాదాలు ఎక్కువ జరుగుతుండడంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జాతీయ రహదారి నిర్మాణాన్ని ప్రారంభించిందని ఆయన తెలిపారు. గుంటూరు నుండి పల్నాడు ప్రాంతానికి వెళ్లే వారితోపాటు హైదరాబాద్ వెళ్లేవారికి ఈ మార్గం అనుకూలంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, గురజాల శాసనసభ్యులు శ్రీనివాసరావు, పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్, డిఎన్ఆర్ లోకల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మితిక తనిఖీ చేసిన ఎక్సైజ్ సీఐ



**ఈపూరు మేజర్ న్యూస్ :** ఈపూర్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలో వున్న మద్యం దుకాణాలలో ఆకస్మిక తనిఖీల లో భాగంగా రొంపిచర్ల మండలం, ఆరెపల్లి గ్రామం లోని శ్రీలక్ష్మి వైన్స్, మరియు ఈపూర్ మండలం ముప్పాళ్ల గ్రామం లోని సెవెన్ హిల్స్ వైన్స్ లను ఆకస్మికం గా తనిఖీ చేసి, ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. దీనికి ముందుగా సదరు మద్యం దుకాణాలు లో మద్యం ధరలను నిర్ధారించుకొనుటకు డెకొయ్ ఆపరేషన్ లు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మద్యం దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని, లేని యడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని, అలాగే బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరం అని తెలపడం జరిగింది. కార్యక్రమం లో ఈపూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అనధికార బిల్డింగ్ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారు?

- కార్పొరేషన్ సమావేశంలో నిలదీసిన ఎమ్మెల్యే మాధవి
- వీధి దీపాలు, చెత్త, డ్రైయినేజి నిర్వహణ పై అసంతృప్తి
- ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్**

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో బుధవారం అధికారుల తీరు పై గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో వీధి దీపాలు, చెత్తనిర్వహణ, డ్రైనేజీ నిర్వహణలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం తగదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గుంటూరు నగర పాలక సంస్థ సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని, పలు సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రధానంగా వీధి కుక్కలు, డ్రైనేజీ, చెత్త , వీధి దీపాలు, ప్లాస్టిక్ నియంత్రణ, పార్కుల అభివృద్ధి, ఎల్.ఈ.డి బోర్డుల ఏర్పాటు, అనధికార బిల్డింగ్ నిర్మాణాల పై చర్యలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లు, వీధి వ్యాపారుల పట్ల మున్సిపల్ సిబ్బంది దురుసు ప్రవర్తన వంటి అంశాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి సభలో ప్రస్తావించారు. వీధి కుక్కల నియంత్రణపై మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ఆమె ప్రశ్నించారు. వీధి కుక్కల కట్టడి గురించి తాను ప్రశ్నిస్తే అధికారులు ఇస్తున్న సమాధానాలు వాళ్ళ అవగాహన రాహిత్యానికి నిదర్శనం. వీధుల్లో కుక్కలు దాడి చేస్తుంటే దానిని అరికట్టమని నేను చెబితే, సంతానాన్ని అరికడతామని చెప్పటం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజుల క్రితం ఒక చిన్నారి మీద ఒక్క దాడి చేస్తే చనిపోయింది మొన్న 24 మంది మీద కుక్క దాడి చేసి గాయపరిచింది. ఈ కుక్కలకు మాంసపు దుకాణాల వద్ద వ్యర్థాలు వేయటం వలన అవి తినటం వలన, ఆహారం దొరక్క మతిస్థిమితాన్ని కోల్పోయి ప్రజల మీద దాడులు చేస్తున్నాయి కనుక వీటికి ఒక షెల్టర్ నిర్మించాలని పదేపదే తాను అసెంబ్లీలో ప్రస్తావించానని అలాగే కౌన్సిల్ దృష్టికి పలుమార్లు తెచ్చినా కూడా ఎటువంటి మార్పులు కనిపించడం లేదు. నగరంలో డ్రైనేజీ, చెత్త, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా లేదని చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లో ఈ సమస్యలు నిత్యకృత్యం అవుతున్నాయి నగర కమిషనర్ ఉదయాన్నే పలువార్డుల్లో తిరిగినా కూడా ఎక్కడ పరిష్కారం దొరకని పరిస్థితి. ప్లాస్టిక్ నియంత్రణ, ఖాళీ స్థలాలు, వెండిగ్ జోన్ వంటి వాటి మీద ఒక చర్చ జరిగే కార్యక్రమం రూపొందించాలని కోరుతున్నాను. నగరంలో ఎక్కడా కూడా ప్లాస్టిక్ నియంత్రణ జరుగుతున్నట్లు కనిపించడం లేదు. వ్యాపారులు ప్రజలు విచ్చలవిడిగా ప్లాస్టిక్ ను ఉపయోగిస్తున్నారు. వ్యాపారులకు ఎక్కడా కూడా కనీసం నోటీసు ఇచ్చిన పరిస్థితి కనిపించడం లేదు. కాల్వలో నీరు నిలిచిపోయినప్పుడు తొలగించే చెత్తలో అధిక భాగం ప్లాస్టిక్ ఉండటం అత్యంత బాధాకరం. కాబట్టి డ్రైనేజి కాలువలపై ఐరన్ మెష్ లు ఏర్పాటు చేయాలి. విధి దీపాల నిర్వహణ సక్రమంగా లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక చోట్ల విధి దీపాలు వెలగడం లేదు గుజ్జనగుండ్లలో, బృందావన్ గార్డెన్స్, కలెక్టరేట్ వంటి ప్రధాన కూడళ్లలో కూడా లైట్లు వెలగడం లేదు దీని వలన అసాంఘిక కార్యకలాపాలకు ఇవి అడ్డాలు గా మారుతున్నాయి. దీనిని ఆసరాగా చేసుకుని కొంతమంది ఆకతాయి లు, గంజాయి బ్యాచ్ పట్టాభిపురం బ్రిడ్జి కింద చేరి మహిళలను వేధిస్తున్నారు కాబట్టి వీధి దీపాల సమస్య ఉన్న చోట వెంటనే పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను. గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో పార్కులు ఏర్పాటు చేయాలి అదే విధంగా ఉన్న పార్కులను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఎల్ఈడి బోర్డులు ఏర్పాటు చేశారు. గతంలో ఇదే ప్రాంతంలో తాము మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తామంటే ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని అనుమతించని నగరపాలక సంస్థ వారు ఇప్పుడు పెద్దపెద్ద ఇనుప స్తంభాలు ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు కలగడం లేదా? అదేవిధంగా రాత్రిపూట ఈ “ఎల్ ఈ డీ డిస్ప్లే” నుండి వచ్చే వెలుతురు వలన వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి అనుమతులు ఇవ్వడానికి గల ఆంతర్యం ఏమిటో అధికారులు చెప్పాలి. ఎల్ఈడి బోర్డుల విషయంలో మరోసారి నగరపాలక సంస్థ అధికారులు ఆలోచించాలి. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లో అనేక అనధికారిక బిల్డింగ్ నిర్మాణాలు జరుగుతున్నాయి అని ప్రతిరోజు పత్రికల ద్వారా ప్రజల ద్వారా అర్జీలు వస్తున్నాయి ఒక ఫ్లోర్ కు అనుమతి తీసుకొని ఐదు ఫ్లోర్ నిర్మిస్తున్న కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు అని సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. గుంటూరు నగరంలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా నలుమూలల నుండే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల నుండి ప్రజలు వస్తుంటారు కాబట్టి వీటి మీద ఒత్తిడి తగ్గించడానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని వైద్య శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబుకు వినతిపత్రం ఇచ్చాము కాబట్టి నగరపాలక సంస్థ వారు నిర్మాణ విషయంలో చొరవ చూపాలి. చిరు వ్యాపారులను నగరపాలక సంస్థ అధికారులు వేధిస్తున్నారు అని తనకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. రోడ్డు పక్కన వ్యాపారం చేసుకోవడానికి అనుమతులు లేవు అని చెప్పి చాలా దురుసుగా ప్రవర్తిస్తున్నారు. కాబట్టి తొలత వారికి స్ట్రీట్ వెండింగ్ జోన్లో స్థలం చూపించి మాత్రమే అక్కడి నుండి పంపాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అప్పటివరకు వారిని ఎవరిని ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు సభ దృష్టికి తెచ్చిన సమస్యలను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో ఒక నిర్ణీత సమయం తెలపాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.

# వేసవి సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

- అత్యధిక ఫీజుల వసూళ్లను చట్ట పరిధిలోనే నియంత్రించాలి
- తీరు మారకుంటే ఆందోళన చేస్తాం
- అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి యశ్వంత్ రఘువీర్ హెచ్చరిక



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా లో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల వారు విద్యా సంవత్సరం మొదలు కాకముందే అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యా సంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి యశ్వంత్ రఘువీర్ డిమాండ్ చేసారు. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిస్థిలు లెక్క చేయకుండా పాఠశాలలు పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్న నారాయణ , శ్రీచైతన్య , భాష్యం, ఎన్ ఆర్ ఐ, ఆక్స్ ఫర్డ్ , వంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపైన, ప్రైవేట్ విద్యా సంస్థల పైన వెంటనే చర్యలు తీసుకోని సీజ్ చేయాలని కోరారు. ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని నడవడుచు కోవాలని అన్నారు .లేని పక్షాన అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఉద్యమాలకు శ్రీకారం చుడతాం అని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు నిర్వహిస్తున్న క్లాసులను వెంటనే నిలుపుదల చేయాలని, విద్యార్థులకు దొరికే కాస్తంత సమయాన్ని వారి ఆనందానికి వదిలివేయాలని బుధవారం ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక పక్క ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు అకాడమిక్ ఇయర్ మొదలు పెట్టాకే అడ్మిషన్స్ చేసుకోవాలి అని జీ.ఓలు తెస్తున్న కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నియమాలను పాటించకుండా అడ్మిషన్లు నిర్వహిస్తుందని మండి పడ్డారు. తక్షణమే అలాంటి విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గుంటూరు జిల్లా లో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగిస్తూ పూర్తి స్థాయిలో పాఠశాలలు , అలానే ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు పూర్తిచేసుకొని పది రోజులు కాకముందే , బ్రిడ్జి కోర్సుల పేరుతో తరగతులు నిర్వహిస్తున్నాయని ఇది సరైన పద్ధతి కాదని హితువు పలికారు. రాష్టంలో తీవ్ర ఉష్ణోగ్రతను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్నం వరకు పాఠశాలలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినా ప్రభత్వ నిబంధనలను ఖాతారు చేయని విద్యాసంస్థలకూ షోకస్ నోటీసు జారీ చేసి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు, గుంటూరు నగరంలో ఎండ తీవ్రత 36 డిగ్రీ లనుండి 40 డిగ్రీ ల వరకున్న ఏమాత్రం విద్యార్థుల ప్రాణాలు, మానసిక ఆరోగ్య పరిస్థిలు లెక్క చేయకుండా పాఠశాలలు పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్న నారాయణ ,శ్రీచైతన్య , భాష్యం, ఎన్ ఆర్ ఐ, ఆక్స్ఫర్డ్, వంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోని సీజ్ చేయాలని కోరారు. ఫిజులు వసూల్ చేయడం లో ముందు చూపున్న కార్పొరేట్ విద్యాసంస్థలకు విద్యార్థుల మానసిక ఆరోగ్యం స్థితిగతులు పట్టవా , కనపడవ అని పేర్కొన్నారు, ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని నడవడుచుకోవాలని అన్నారు వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి యశ్వంత్ రఘువీర్ కోరారు. గుంటూరు జిల్లాలోని ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నా కొన్ని ప్రైవేట్ పాఠశాలల వారు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ వేసవి సెలవుల్లో 9 వ తరగతి విద్యార్థులకు ముందుగానే 10 వ తరగతి క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేసే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై తక్షణమే డి ఈ ఓ అటువంటి పాఠశాలలను విజిట్ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కొత్త డిజైన్లతో శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

జియంసీ మేయర్ కోవెలమూడి రవీంద్ర, జియంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు, బీజేపీ రాష్ట్ర నాయకులు జై ప్రకాష్ పాల్గొన్నారు. వేదమంత్రాల పఠనంతో శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్ అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సభలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ఫ్లై ఓవర్ మంజూరు ఫలితం అంతా పెమ్మసాని వల్లే జరిగిందని అందరూ అంటున్నారు. ఏదైనా ఒకే వ్యక్తి వల్ల ఏ అభివృద్ధి జరగదు. కూటమి ప్రభుత్వాన్ని నమ్మి మాకు ఓట్లు వేసి విజయాన్ని అందించిన ఓటర్లకు, ప్రజలకు, నన్ను నమ్మి నాకు టికెట్ అందించిన నారా చంద్రబాబునాయుడుకి, నన్ను ప్రోత్సహించిన పవన్ కళ్యాణ్.కి, ఈ ప్రాజెక్టులను ప్రతిపాదించినప్పుడు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటూ అనుమతులు మంజూరు చేసిన నితిన్ గడ్కరీ కి, ప్రతి అంశంలోను సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీ కి ఇలా ప్రతి ఒక్కరికి ఈ ప్రాజెక్టుల అమలులో, అనుమతుల మంజూరులో భాగముంది అని చెప్పడానికి గర్వపడుతున్నాను. బ్రిడ్జ్ డిజైన్లు, కన్స్ట్రక్షన్లు వంటి అనేక పనుల్లో మా ఎమ్మెల్యేలు, కలెక్టర్ మేయర్ అందరూ కో- ఆర్డినేట్ చేసినప్పుడు మాత్రమే ఇలాంటి మంచి ప్రాజెక్టులు అందుబాటులోకి తేవడంలో సహకరించారు. అందుకే చెప్తున్నాను ఈ విజయం నా ఒక్కడిది కాదు, మన అందరిది న్నారు. ఈ ప్రాజెక్టును తీసుకొచ్చినప్పుడు ఎన్నో అపోహలు ఉన్నాయి. కానీ వాస్తవాలు ప్రజలకు తెలియాలి. బ్రిడ్జి పొడవు ఇంతకుముందు 430 మీటర్లు ఉంటే ఇప్పుడు అందుకు రెండింతలు పెంచామన్నారు. హిందూ కాలేజ్ దగ్గర బ్రిడ్జ్ ల్యాండ్ అయితే ట్రాఫిక్ మొత్తం జామ్ అవుతుంది. లెఫ్ట్ సైడ్ వెళ్లే వాళ్లకి ఇబ్బందులు ఏర్పడతాయి. ఫోర్ లైన్ బ్రిడ్జితో పాటు జిజిహెచ్ దగ్గర 3 అండర్ పాసులు ఇచ్చాము. ఇప్పుడు ఆర్ యూ బి నిర్మిస్తే ఏదైనా జరగరానిది జరిగితే క్షమించలేని పొరపాటు చేసిన వాళ్లం అవుతామన్నారు. పైగా వచ్చిన అనుమతులు కాదని, కొత్త ప్రతిపాదనలు చేస్తే, అసలు అనుమతులకే బ్రేక్ పడుతుంది. తిరిగి మళ్లీ మంజూరు చేయించడ మనేది ఇప్పుడప్పుడే అయ్యే పని కాదన్నారు. కచ్చితంగా రాబోయే రోజుల్లో ఆర్ యు బి నిర్మాణానికి ప్రయత్నిస్తాం. సర్వీస్ రోడ్ల నిర్మాణానికి, బ్రిడ్జి నిర్మాణానికి అసలు సంబంధమే లేదు. భవిష్యత్తులో అవసరమైతే సర్వీస్ రోడ్లను మళ్లీ నిర్మించుకోవచ్చన్నారు. నాలుగు లైన్లకు బదులు ఆరు లైన్లతో వంతెన నిర్మించాలని చాలామంది అంటున్నారు. సిటీ మధ్యలో ఆరు లైన్ల వంతెన కట్టాలంటే రెండు వైపులా భారీగా ఆస్తి నష్టం ఏర్పడవచ్చు. ఆస్తి నష్టం పై ఎవరైనా ప్రశ్నిస్తే అసలు ప్రాజెక్ట్ పూర్తిగా ఆగిపోయే ప్రమాదం ఉంది. ఇన్నర్ రింగ్ రోడ్డులో ఉన్న నిర్మాణాలు తొలగిస్తే ఇన్నర్ రింగ్ రోడ్డు మూడోదశ రహదారి నిర్మాణం కూడా మొదలు పెట్టవచ్చు. ఇప్పటికే మంజూరు చేయించుకున్న నాలుగైదు బ్రిడ్జిల నిర్మాణాలు కూడా రాబోయే 2- 3 ఏళ్లలో కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. ఈ శంకర్ విలాస్ బ్రిడ్జ్ నిర్మాణానికి మూడేళ్ళ సమయం పడుతుందని చాలామంది అపోహలు సృష్టిస్తున్నారు. ఒక గుంటూరులోనే కాదు ఏపీలోనే అత్యంత వేగవంతంగా నిర్మితమయ్యే వంతెనగా శంకర్ విలాస్ ప్రజలు పూర్తి చేసి చూపిస్తామన్నారు. నిర్మాణ విషయాల్లో ఏ ఒక్క పొరపాటు గాని, తప్పు గాని జరగకుండా చూసు కోవాల్సిన బాధ్యత అధికారులపై పెడుతున్నాను. ఎవరికైనా నష్టపరిహారం కావాలా మరి ఏదైనా ఉంది అంటే మమ్మల్ని సంప్రదిస్తే అందరూ చర్చించుకుని సంప్రదిస్తే తగిన పరిష్కారం



చూపిస్తామన్నారు.

జిల్లా ఇంచార్జ్ మంత్రి పర్యాటక , సాంస్కృతిక సినియాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం, రాష్ట్ర అభివృద్ధికి పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. ఎన్నో సవాళ్లను అధిగమించి గుంటూరు నగరంలో నూతన హంగులతో రూపుదిద్దుకుంటోన్న శంకర్ విలాస్ వంతెన (ఆర్వోబీ) నిర్మాణం జిల్లా అభివృద్ధికి బాటలు వేయనుందని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ గుంటూరు జిల్లా అభివృద్ధిలో కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక శాసనసభ్యుల భాగస్వామ్యాన్ని అభినందించారు. భవిష్యత్ అవసరాల మేరకు కొత్త ఆర్వోబీని నిర్మించాలన్న ప్రజల దశాబ్దాల అవసరాన్ని గుర్తించి అందుకు బాటలు వేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఎంతో కాలంగా ప్రజలందరూ ఎదురుచూసిన బ్రిడ్జి నిర్మాణం చేయడం అసాధారణమైన విషయమన్నారు. చరిత్ర కలిగిన ఈ బ్రిడ్జి మరెన్నో కాలాల పాటు ప్రజలకు సేవలందిస్తుందన్నారు. గుంటూరు జిల్లా ఎంపీ, కేంద్రమంత్రి పెమ్మసాని చొరవతో గుంటూరు ప్రజల చిరకాల వాంఛ నెరవేరడం, ప్రస్తుతం తాను గుంటూరు ఇంచార్జి మంత్రిగా ఉన్న సమయంలో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమం జరగడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఇక్కడి ప్రజాప్రతినిధులు చూపిస్తున్న కృషిని మంత్రి దుర్గేష్ కొనియాడారు. తద్వారా జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక ప్రయోజనాల నేపథ్యంలో నిర్మించిన శంకర్ విలాస్ బ్రిడ్జికి సహకరించిన బాధితులకు ప్రత్యామ్నాయం చూపించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు.

శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గుంటూరు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దే అంశాలపై, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి సమస్యల పరిష్కారంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ , జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవతో కృషి చేస్తున్నారన్నారు. శంకర విలాస్ బ్రిడ్జి అంటే నాకు ఎంతో ఇష్టమని , విద్యార్థి నాయకునిగా, వామపక్ష భావాలు కలిగి ఎన్నో పోరాటాలు చేసిన సంఘటనలకు ప్రత్యక్ష సాక్ష్యం శంకర్ విలాస్ బ్రిడ్జి అన్నారు. గుంటూరు నగరాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నా న్నారు.

జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ ఈ రోజు శంకర్ విలాస్ ఆర్ ఓ బి కి శంఖుస్థాపన కార్యక్రమంలో అందరితో కలసి పాల్గొనడం ఎంతో సంతోషకరమన్నారు. శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి గడచిన రెండు నెలల్లో అన్ని శాఖలతో సమావేశాలు నిర్వహించి సమన్వయంతో ముందుకు వెళ్లడం జరిగిందన్నారు.

గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రస్తుతం నగర జనాభా, వాహనాల సంఖ్య పెరిగిందను ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవు తున్నాయన్నారు. బ్రిడ్జి నిర్మాణం వలన నష్టపోయిన వారికి జిల్లా కలెక్టర్తో చర్చించి నష్టపరిహారం ఇవ్వడం జరిగిందన్నారు.

వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ గుంటూరు నగర ప్రజల చిరకాల వాంఛ శంకర్ విలాస్ ఆర్ ఓ బి నిర్మాణమని , ప్రజలు పడుతున్న ఇబ్బందులు కొంత వరకు తీరతాయని భావిస్తున్నానన్నారు.

తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు నగరంలోని సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. గుంటూరులో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే వారు లేరని అనుకుంటుంటే మన కళ్ల ఎదుటే పరిష్కారం దొరుకుతుందని ఎవరు ఊహించలేదని , నాలుగు లైన్ల శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి పెమ్మసాని 98 కోట్ల రూపాయలు మంజూరు చేయించారన్నారు.

ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ గుంటూరు నగరానికి శంకర్ విలాస్ బ్రిడ్జి తలమానికంగా నిలుస్తుందని, ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయన్నారు. గత ఐదు సంవత్సరాలుగా గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని నాశనం చేసిందన్నారు. గుంటూరు నగరంలో నాలుగు బ్రిడ్జిల నిర్మాణాలకు మంత్రి డా. పెమ్మసాని అనుమతులు తెచ్చారన్నారు. రోడ్లు , డ్రైన్లు , మంచినీటి పథకాలు తీసుకుని రావడం సంతోషకరమన్నారు.

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గల్లా మాధవి మాట్లాడుతూ గుంటూరు ప్రజల ఆకాంక్ష శంకర్ విలాస్ బ్రిడ్జి అని , బ్రిడ్జి నిర్మాణానికి నేడు శంఖుస్థాపన చేయడం జరిగిందని , రానున్న రోజుల్లో బ్రిడ్జి నిర్మాణం జరిగే రోజుల్లో ప్రజలు కష్టాలు తీర్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 24 నెలల్లో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ముఖ్యమంత్రి వర్యుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తామన్నారు.

బీజేపీ రాష్ట్ర నాయకులు జై ప్రకాష్ మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణం , పోలవరం ప్రాజెక్టు , శంకర్ విలాస్ ఆర్ఓ బి నిర్మాణం కేంద్ర ప్రభుత్వం చొరవతోనే జరుగుతున్నాయన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యం దిశగా రాష్ట్రాలు అభివృద్ధి చెందే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గుంటూరు నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమం అని , ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందిస్తామని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం వల్ల నష్టపోయే ప్రతి ఒక్కరికీ నష్టపరిహారం అందిస్తామని కూటమి ప్రభుత్వం తరఫున వాగ్దానం ఇస్తున్నామన్నారు.

జియంసి కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్ ఓ బి నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం చాలా సంతోషకరమన్నారు. 1958 లో నిర్మించిన ఈ బ్రిడ్జి పున:నిర్మాణానికి వంద కోట్లు , నష్టపరిహారం మొత్తం రూ. 130 కోట్లు అవుతుందన్నారు. అతి తక్కువ కాలంలో బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు తీసుకువచ్చి శంఖుస్థాపన చేయడానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ నగరపాలక సంస్థ నుండి త్వరితగతిన ఈ ప్రాజెక్టు ను ముందుకు తీసుకువెళతామన్నారు.

ఈ కార్యక్రమంలో జియంసి డిప్యూటీ మేయర్ సజీలా, పొన్నూరు మాజీ శాసన సభ్యులు రావి వెంకట రమణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య, జనసేన జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వర రావు, తిరుపతి రావు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## జీజీహెచ్‌కు దాతల చేయూత ప్రశంసనీయం

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



వైద్య పరికరాలు అందించిన హెచ్డీఎఫ్ సీ బ్యాంకు, త్రిపురనేని రవికుమార్ ప్రారంభించిన ఎంపీ పెమ్మసాని, ఎమ్మెల్యే నసీర్ గుంటూరు ప్రభుత్వాస్పత్రి అభివృద్ధిలో దాతల చేయూత ఒక గొప్ప అధ్యాయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. జీజీహెచ్ లో కంటి విభాగానికి రూ. 65 లక్షల విలువైన వైద్య పరికరాలను హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంక్, రూ. 20 లక్షల విలువైన వైద్య పరికరాలను ఆస్పత్రి ట్రస్ట్ బోర్డు చైర్మన్ త్రిపురనేని రవికుమార్ ఆధ్వర్యంలో అందించారు. స్థానిక జీజీహెచ్ లోని సుశ్రుత హాల్ లో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ఎమ్మెల్యే నసీర్ హాజరయ్యారు. తొలుత ఆస్పత్రి సూపరింటెండెంట్ యశస్వి రమణ నసీర్ కు ఘన స్వాగతం పలికారు. గత పది నెలల కాలంలో గుంటూరు ప్రభుత్వాస్పత్రికి దాతలు గొప్ప సహకారం అందించడం సీఎం చంద్రబాబు నాయుడుపై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుందని చెప్పారు. జీజీహెచ్ మరింత అభివృద్ధి దిశగా తీసుకెళతామని స్పష్టం చేశారు.

## గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ రేసులో సుఖవాసి..!

(మొదటి పేజీ తరువాయి)

పలువురు కీలక నేతలు ఇప్పటికే నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ల దృష్టికి సుఖవాసి శ్రీనివాసరావు పేరును తీసుకెళ్లినట్లు సమాచారం. ఆయన పార్టీ కోసం చేసిన సేవలు, సమస్యల పరిష్కారంలో వ్యవహరించిన తీరు పట్ల అధిష్ఠానం సైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. అత్యంత కీలకంగా భావిస్తున్న ఈ పదవిని ఇస్తే పార్టీ కోసం నిబద్ధతగా పనిచేసేవారికి అధిష్ఠానం పెద్దపీట వేస్తుందన్న నమ్మకం క్రింది స్థాయి పార్టీ వర్గాల్లో కలిగించినట్లు అవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**పార్టీకి కష్టకాలంలో ట్రబుల్ షూటర్ సుఖవాసి**

ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో సుఖవాసి ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొన్నారు. పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తిన సందర్భాల్లో ఆయన చాకచక్యంగా వ్యవహరించి, సమస్యలను పరిష్కరించగలిగారు. ఈ నేపథ్యంతో అధిష్ఠానం ఆయనను 'ట్రబుల్ షూటర్'గా పరిగణిస్తుంది. పార్టీలో అంతర్గతంగా నేతల మధ్య అభిప్రాయ వేదాలు తలెత్తిన సందర్భాల్లో కూడా వారి మధ్య పొరపొచ్చాలు తొలగించడంలో సుఖవాసి కీలక పాత్ర పోషించారన్న గుర్తింపు ఉంది.

**మరో వారం రోజులలో తుది నిర్ణయం?**

పార్టీ వర్గాల సమాచారం మేరకు ఈ వారంలో గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నియామకంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయి. ఇప్పటికే జిల్లా నేతల అభిప్రాయాలు అధిష్ఠానం సేకరించినట్లు తెలుస్తోంది.. వీరిలో ఎక్కువమంది సుఖవాసి శ్రీనివాస్ పేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి సూచించినట్లు తెలిసింది. ప్రస్తుత రాజకీయపరిణామాలు చూస్తే, గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి సుఖవాసి శ్రీనివాస్ కు ఖాయమన్న భావన పార్టీ వర్గాల్లో బలంగా నెలకొన్నది.

## ప్రజల ప్రశాంతత కోసం పల్లె నిద్ర - ఎస్ఐ సుధీర్



దుర్గి మేజర్ న్యూస్ : ప్రజల ప్రశాంతం కోసమే పల్లె నిద్ర అని స్థానిక ఎస్సై సుధీర్ కుమార్ అన్నారు. మంగళవారం రాత్రి మండలపరిధిలోని ఆత్మకూరులో పల్లె నిద్ర కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో జరిగే సమస్యలను గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆత్మీయత కలిగి ఘర్షణలు లేని ఆత్మకూరు గ్రామంగా తీర్చిదిద్దటానికి గ్రామస్తులు,పెద్దలు, నాయకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. చిన్న చిన్న విషయాలు కోసం పంతం పట్టి గొడవలు సృష్టించు కోవద్దని హితవు పలికారు. గోటితో పోయే అంశాలను గొడ్డలి దాకా తెచ్చుకోవద్దన్నారు. సోదరభావం కలిగి కలిసి,మెలిసి ఉండాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎస్సీ కాలనీలో రాత్రి పూట బస చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుదీర్ కుమార్ గ్రామస్తులు పేరువాల ఏసోబు, మాచర్ల మధార్, పేరువాల ఏడుకొండలు, మందా చెన్న, మందా గురవయ్య, మందా రాంబాబు పోలీసు సిబ్బంది, కాలని వాసులు పాల్గొన్నారు.

# ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు

## వ్యక్తిత్వ వికాస నిపుణులు నూతలపాటి అరవింద్, ప్రత్యూష సుబ్బారావు

**గుంటూరు మేజర్ న్యూస్ :**

స్టెప్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్, వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు స్టెప్ కన్వీనర్ ఆత్మకూరి ధర్మారెడ్డి, మానవత చైర్మన్ పావులూరి రమేష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 6/9, బ్రాడీపేట, జ్యోతి నిలయము నందు మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. నేడు విద్య, వైద్య రంగాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో, వ్యాపార రంగాల్లో రాణించడంలో మాతృభాషతో దీటుగా ఇంగ్లీష్ భాష మీద కూడా పట్టు సాధించాల్సిన అవసరం ఉందని, తద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోగలమని తెలిపారు. మనల్ని అత్యున్నత స్థానాల్లో నిలబెట్టేందుకు వ్యక్తిత్వ



వికాసం దోహదపడుతుందని, కావున ఈ రెండింటినీ ఉచితంగా అందించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ మనస్తత్వవేత్తలు, వ్యక్తిత్వ వికాస నిపుణులైన నూతలపాటి అరవింద్, ప్రత్యూష సుబ్బారావు పర్యవేక్షణలో ఉదయం 8 నుండి 11 గంటల వరకు విద్యార్థులకు, సాయంత్రం 4 నుండి 7 గంటల వరకు పెద్దలకు, టీచర్లకు ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు, ఈ సదవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగపరచుకొని లబ్ధి పొందవలసినదిగా కోరారు. అదనపు వివ రాలకు ఆత్మకూరి ధర్మారెడ్డి, స్టెప్ కన్వీనర్ 81432 34555, పావులూరి రమేష్, మానవత చైర్మన్ 9866012690 లకు ఫోన్ చేసి వరాలు తెలుసుకోవాలని సూచించారు.

# శివారు కాలనీలకు మౌలిక వసతులు కల్పించాలి

## ఎమ్మెల్యే చదలవాడకు వినతిపత్రం సమర్పించిన ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి రెడ్ బాషా

**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

నరసరావుపేట పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న టిడ్కో గృహాలు, జగనన్న కాలనీ, గుమస్తా కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య (ఎంసీపీఐయూ) పల్నాడు జిల్లా కార్యదర్శి రెడ్ బాషా డిమాండ్ చేశారు. బుధవారం కాలనీవాసులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా రెడ్ బాషా మాట్లాడుతూ.. నరసరావుపేట నుండి చిలకలూరిపేటకు వెళ్లే మార్గంలో మెయిన్ రోడ్డుకు కిలోమీటర్ల దూరంలో 1500 టిడ్కో గృహాలు, అలాగే జగనన్న కాలనీలో 600 ఇళ్లతో పాటు ఆ పక్కనే గుమస్తాల కాలనీలో సుమారు 20 గృహాలు ఉన్నాయి. ఈ కాలనీల్లో నివసించే వారంతా పేద ప్రజలు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి వారిదని చెప్పారు.పట్టణంలో రోజువారీ పనులు పూర్తి చేసుకుని రాత్రివేళల్లో ఇళ్లకు చేరుకోవాల్సి ఉంటుంది. కాలనీలోని రహదారికి ఇరువైపులా వీధిదీపాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. చిమ్మచీకటిలో ఇంటికి వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు. విష పురుగులు, సర్పాల సంచారం ఎక్కువగా ఉందని చెబుతున్నారు. దీనికితోడు మందుబాబులు రోడ్డు వద్దకు చేరుకుని మద్యం తాగుతూ, ఖాళీ సీసాలను రోడ్డుపై పగలుగొడుతున్నారు. అంతేకాకుండా కాలనీవాసుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు



వచ్చారు. గృహాలకు ఉత్తరం వైపున రైల్వే ట్రాక్ ఉండటం వలన తల్లిదండ్రులు చిన్న పిల్లలను ఇంటి వద్దనే వదలి పనులకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీని వలన పిల్లలు రైల్వే ట్రాక్ పైన ఆడుకోవడానికి వెళ్తున్నారు. ప్రమాదం పొంచివున్న కారణంగా ఉత్తరం వైపు ప్రహరీ గోడ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. కాలనీవాసుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని వెంటనే వీధిలైట్లు ఏర్పాటు, రైల్వే ట్రాక్ పక్కన ప్రహరీ గోడను నిర్మించాలని ఎమ్మెల్యే అరవిందబాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ పల్నాడు జిల్లా నాయకులు అలీఖాన్, యువజన సంఘం నాయకులు మహబూబ్ బాషా, షేక్ మస్తాన్ షరీఫ్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు





**నరసరావుపేట మేజర్ న్యూస్:-**

7-5-25 బుధవారం ఉదయం నరసరావుపేట పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు చైర్మన్ కొత్త మాసు మెహర్ బాబు, కార్యదర్శి కొత్తమాసు వెంకటప్పయ్య, కోశాధికారి పొత్తూరి వెంకటలక్ష్మి వరప్రసాదరావు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీ వాసవి అమ్మవారి జన్మ దినోత్సవ వేడుకలు నిర్వహించబడినవి. అమ్మవారికి అభ్యంగ స్నానము, సుప్రభాతము, 102 మంది మహిళలచే అఖండ కుంకుమార్చన, 102 కలశములచే ఊరేగింపు,వాసవి స్తూపమునకు 102 మంది మహిళలచే అభిషేక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడినవి. మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు, పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ అమ్మవారి జననం వారి చరిత్ర ఎంతో గొప్పదని తెలియపరుస్తూ ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ వ్యాపారంలో అభివృద్ధి చెందుతూ, సుఖసంతోషాలతో అక్క చెల్లెలు అందరూ సుఖంగా ఉండాలని కోరినారు. ఊరేగింపుల్లో పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులు చైర్మన్ మెహర్ బాబు సతీమణి బహుమతులు అందజేసినారు.

# వైభవంగా బ్రహ్మంగారి ఆరాధన

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**

కలియుగ ప్రత్యేక్ష దైవం.. భూత భవిష్యత్ వర్తమానం లో జరిగిన, జరగనున్న అనేక విషయా లను భక్తులకు భోదించిన కాలజ్ఞాన కర్త వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన బుధవారం ఆశ్రమం లో వైభవంగా నిర్వహించారు. శ్రీసనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో కొలువై ఉన్న గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



స్వామి వారి ఉత్సవ మూర్తితో జీవ సమాధి పూజను లక్ష మల్లెల తో నిర్వహించారు. ఆశ్రమం ధర్మకర్త మఠాధిపతి లలితాంబ మాతాజీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

# వినుకొండ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు



**వినుకొండ మేజర్ న్యూస్:** శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్సవ సందర్భంగా వినుకొండ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉలవపూడి రాము డీకొండ వెంకటాచారి కార్యక్రమాలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకటాచారి మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి కులాలకు మతాలకు వ్యతిరేకంగా పోరాటం చేసినటువంటి దైవాను సంభూతుడు కొనియాడారు ఇలా చెప్పుకుంటూ పోతే వీరబ్రహ్మేంద్ర స్వాముల గురించి మన భవిష్యత్తు తరాలకు ఎంతో విద్య విజ్ఞానాన్ని నేర్పినటువంటి ఏకైక గురువు వీరబ్రహ్మేంద్రస్వామి అప్పట్లో అనేక రకాల మహిమలను చూపి ప్రజలకు కనువిప్పు చేసినటువంటి ఆధ్యాత్మికవేత్త ఆయన ఒక వ్యక్తిగా కాకుండా ఒక సంఘసంస్కర్త ఆధ్యాత్మిక వ్యక్తి దైవాన్ని సంభూతుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో స్వామివారి భక్తులు తీర్థప్రసాదాలు సమర్పించినారు అని కొనియాడారు



## భాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ..!

- బాధిత కుటుంబాలకు 7 లక్షల విలువగల చెక్కుల పంపిణీ
- ఇప్పటికే 300 మందికి సీఎం సహాయ నిధి ద్వారా చెక్కుల పంపిణీ
- రూ. 4 కోట్ల నిధులను అందజేసినట్లుగా తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

భాధిత కుటుంబాల పాలిట భరోసా సీఎం సహాయ నిధి అని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ. 7 లక్షలు విలువ చేసే సీఎంఆర్ఎఫ్ నగదు చెక్కులను బాధితులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఆపదలో ఉండి, హాస్పిటల్ బిల్స్ కట్టలేని పేదలకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని ఆయన చెప్పారు. నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు దాదాపు 300 మందికి రూ. 4 కోట్లు విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ నగదు చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## బ్రిటిష్ వారి గుండెల్లో నిదురించిన అల్లూరి సీతారామరాజు

**- జడ్పీ చైర్మన్ క్రిస్టినా నివాళి**



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:**

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడిన మహానీయుడు స్వాతంత్ర సమరయోధుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు అని, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా పేర్కొన్నారు .స్వాతంత్ర సమరయోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా, బుధవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు సాయుధ పోరాటాన్ని ఎంచుకుని బ్రిటిష్ వారికి కంటి మీద కునుకు లేకుండా చేశారని నివాళు లర్పించారు. అకౌంట్స్ ఆఫీసర్ పుల్లగూర శామ్యూల్ పాల్ మాట్లాడుతూ భారతీయులపై బ్రిటిష్ వారు చేస్తున్న దౌర్జన్యాలను తిప్పి కొట్టడమే కాకుండా వారికి కంటిలో నలుసులా మారి నిద్ర లేకుండా చేశారన్నారు. స్వతంత్ర పోరాటంలో ఆయన చేసిన పోరాటం మరువరానిది అన్నారు . పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ కూచిపూడి మోహన్, రావు ఏవో రత్నం బాబు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం స్ఫూర్తి దాయకం అన్నారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పోరాటం చేశారన్నారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జడ్పీ చైర్మన్ తో పాటు ఉద్యోగులు సిబ్బంది నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉద్యోగులు తోట ఉషాదేవి, నిర్మల భారతి తదితరులు పాల్గొన్నారు.

## ట్రక్కు డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన డాక్టర్ చదలవాడ

**- జిల్లా రవాణా శాఖ అధికారి సంజీవ్ కుమార్**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :-**

నరసరావుపేట శాసనసభ సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పార్ల మెంటు నియోజకవర్గంలో నూతనంగా ట్రక్కు డ్రైవింగ్ శిక్షణ కేంద్రానికి అనుమతులు లభించిన సందర్భంగా ఆ యొక్క రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్ పేరుతో స్థానిక రీజనల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వారి కార్యాలయం పక్కనే ఏర్పాటుచేసిన హెవీ డ్రైవింగ్ స్కూల్ ని పల్నాడు జిల్లా రవాణా శాఖ అధికారి సంజీవ్ కుమార్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివ నాగేశ్వరరావు తో జండా ఊపి నరసరావుపేట శాసనసభ సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ప్రారంభించారని ఆ సంస్థ మేనేజింగ్ పార్ట్నర్ కనకదుర్గ పద్మజ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ






మాట్లాడుతూ వెనుకబడిన పల్నాడు జిల్లాలో స్వయం ఉపాధి కోసమే ట్రక్కు డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఈ యొక్క ట్రక్కు డ్రైవింగ్ శిక్షణ ద్వారానే ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. రవాణా శాఖ జిల్లా అధికారి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఒక మహిళ స్వచ్ఛందంగా అనేక రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ నేడు ఈ యొక్క హెవీ డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేయటం చాలా సంతోషకరమని రాబోయే రోజుల్లో సుశిక్షితమైన డ్రైవర్లను తయారుచేయడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివనాగేశ్వరరావు మాట్లాడుతూ మన అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న చదువు లేని వారికి డ్రైవింగ్ శిక్షణ ఉపాధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రంగశెట్టి రామకృష్ణ బత్తుల మురళి కడియాల తాండవ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రారంభించిన ఎంపీపీ షేక్ జబీన్..

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:**

దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో బు. ధవారం మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రజల చేతిలో చేతిలో ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీపీ షేక్ జబీన్ ప్రారంభించారు. మనమిత్ర వాట్సాప్ నుండి గ్రామ వార్డు సచివాలయం ద్వారా ఈ క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించి రెండు వందల సేవ. లు పొందవచ్చునని తెలియజేశారు. ఎంపీ పి షేక్ జబీన్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శిలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు ఫీల్డ్ అసిస్టె ంట్లతో సమీక్ష సమావేశం జరిగింది . సమావేశంలో ఎంపీపీఏ శ్రీనివాసరావు హౌసింగ్ ఏఈ జీవి సుబ్బారావు పాల్గొనగా ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకంపై హౌసింగ్ పథకం పై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత పనులు చేయుటకు అనుకూల మైన వాతావరణం ఉన్నందున గ్రామంలో ఉపాధి పనులు హౌసింగ్ పనులు వేగవంతం చేయవలసినదిగా ఎంపీపీ షేక్ జబీన్ తెలిపారు. ప్రతి గ్రామంలో జరిగే పనులను పర్యవేక్షిం చడం జరుగుతుందన్నారు. సమీక్ష సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ పి ఎం ఏ వై 1.0లో మంజూరు అయిన గృహములను ఎస్సీ, ఎస్టీ బీసీలకు అదనముగా మంజూరు చేసిన నిధులతో ఇల్లు త్వరితగతిన పూర్తించుకో పూర్తి చేసు కోవాల్సిందిగా కోరారు. పీఎం ఏవై2.0 సర్వేలో ఇల్లు కావల సిన లబ్ధిదారుల పేర్ల నమోదు చేయవలసిందిగా తెలిపారు. ఈ సమావేశము నందు హౌసింగ్ ఏఈ సుబ్బారావు ఫీల్డ్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొనగా గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు



కోవాల్సిందిగా తెలిపారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఉపాధి హామీ పనులు పంటల కూడికతీయుట, చెరువుల పూడికలు , సేద్యప కుంటలో కంపోస్ట్ పనులు సోప్ కిడ్స్ పండ్లతోటల పెంపకం తదితరవి జరుగుచున్నవ నీ ఉపాధి హామీ పని కింద చేసిన పనికి కొలతలు ప్రకారం పనికి కూలి 07 రూపాయల వేతనం చొప్పున చెల్లింపులు జరుగుతున్నాదన్నారు. కొత్తగా జాబ్ కార్డులు కావలసినవారు తమ ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ తీసుకుని గ్రామపంచాయతీ కార్యాలయం నందు జాబ్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు .దుగ్గిరాల మండలంలో మొత్తం జాబ్ కార్డులు 110,67 జాబ్ కార్డులు గాను ఈరోజు 3,785 మందికి ఉపాధి పని కల్పించబడిందని అన్నారు దుగ్గిరాల పంచాయతీ సెక్రెటరీ కె వివేకానంద తో పాటు పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలతో రైతులకు మేలు : డీడీఏ శివకుమారి

నూజెండ్ల మేజర్ న్యూస్:- భూసార పరీక్షల కొరకు నిర్దేశించిన లక్ష్యం మేరకు మట్టి నమూనాలను సేకరించి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా వనరుల కేంద్రం (డీఆర్సీ), డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (డీడీఏ) ఎం. శివకుమారి అన్నారు. మండలంలోని ఉప్పలపాడు, తలర్లపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలో సిబ్బంది చేపడుతున్న మట్టి నమూనాల సేకరణ కార్యక్రమంను డీడీఏ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖరీఫ్ సీజన్ 2025-26 సంవత్సరానికి మట్టి నమూనాల సేకరణతో పాటు రైతు వివరాలు, పంటల సాగు వివరాలు ఏప్పటికప్పుడు సాయిల్ హెల్త్ కార్డ్ యాప్ లో ఆన్లైన్ లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన మట్టి నమూనా సేకరణ కార్యక్రమంను రైతులు సోదరులు అందరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు. సేకరించిన నమూనాలలో ప్రయోగశాలో పరీక్ష అనంతరం ఉదజని సూచిక, లవణ పరిమాణం, సేంద్రీయ కర్బనం, లభ్య నత్రజని, భాస్వరం, పొటాషియం మరియు సూక్ష్మ పోషకాలు స్థాయి ఎలా ఉన్నదో నిర్ధారిస్తూ ఉన్న సమాచారంతో కూడిన నేల ఆరోగ్య పత్రం (సాయిల్ హెల్త్ కార్డు) ను రైతులకు అందజేయునట్లు తెలిపారు. సమస్యాత్మక నేలలకు భూసార పరీక్ష ఫలితముల ఆధారంగా రైతులకు



రాయితీపై సూక్ష్మ పోషకాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్షేత్ర సందర్శనలో ఏఈవో ఎలీషా,బి.అప్పారావు, విహెచ్ఏ తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు అధికారులు సమష్టి కృషితో పని చేయాలి

## పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు..

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

పట్టణంలోని కాకతీయ కల్యాణ మండపం నందు బుధవారం స్థానిక శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ అధ్యక్షతన నియోజక వర్గ సమీక్షా సమావేశం జరిగింది. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవ రాయలు, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ గనోర్ సూరజ్ ధనంజయ్, జిల్లాస్థాయిలో అన్నీ శాఖల అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో రోడ్లు బ్రిడ్జిల సమస్యలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. లక్కరాజు గార్లపాడు రోడ్ లో శిధిలావస్థ కు చేరిన బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, సత్తెనపల్లి- అమరావతి మార్గంలో నంది గామ వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మంజూరైన గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని, సాగు నీటి పారుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధికారులు సమష్టి కృషితో పని చేయాలన్నారు. వేసవి కాలంలో నీటి సమస్యలను ఎదుర్కొనేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని, పేదలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలన్నారు. దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని శాసన సభ్యులు కన్నా కోరారు. పంచాయితీ రాజ్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా లోపం లేకుండా చేయాలని ఆదేశించిన పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు. రానున్న సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చేరే వారి సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్ కుమార్ సూచించారు. రెవెన్యూ శాఖలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియజేశారు. జిల్లా పరిషత్ అధికారులను త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, కోర్టుకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించి త్వరగా కేటాయించాలని అధికారులకు సూచించారు.

గ్రామాలలో, పట్టణం లో విరిగిన, పాడుబడినకరెంటు పోల్స్ ను, అలాగే లో లెవెల్ విద్యుత్ కనెక్షన్లను, తక్షణమే చర్యలు తీసుకొని వాటిని పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకు సంబంధించిన విత్తనాలు, యాంత్రికరణ పనిముట్లు, అలాగే సబ్సిడీ మీద వచ్చే అన్ని పరికరాలను అందుబాటులో ఉండేలా చూడాలని అగ్రికల్చర్ ఆఫీసర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అన్ని శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల అధికారులు పాల్గొన్నారు.










# పట్టణంలోని నాలుగో వార్డ్ టిడిపి అధ్యక్షులుగా జానకి రామారావు



సత్తెనపల్లి, మేజర్ న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు తాతా జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని వార్డుల్లో పార్టీ వార్డు కమిటీలకు ఎన్నికను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం పట్టణంలోని నాలుగో వార్డ్ లో కమిటీ ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. నాలుగో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా దూపగుంట్ల జానకి రామారావు, ప్రధాన కార్యదర్శిగా షేక్ జానీ భాషలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తాతా జయప్రకాష్ నారాయణ ప్రకటించారు. అనంతరం నూతన కమిటీని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జానకి రామారావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వార్డు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు ఎల్లినేడి రామస్వామి, ఆతుకూరి నాగేశ్వరరావు, కంబాల వెంకటేశ్వర రావు, సర్వేపల్లి సీతారామాంజనేయులు, పెద్దింటి వెంకటేశ్వర్లు,నూర్ భాషా జాన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత రంగానికి ఉచిత న్యాయ సహాయం

**- ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె నరేందర్‌రెడ్డి**





**యడ్లపాడు, మేజర్ న్యూస్:**

మండలపరిధి లోని యడ్లపాడు ఎస్ ఎస్ ఎల్ స్పిన్నింగ్ మిల్లు లో చిలకలూరిపేట మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సు బుధవారం జరిగింది. అంతర్జాతీయ కార్మిక వారోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని, స్థానిక ఎస్‌ఎస్‌ఎల్ నూలు మిల్లులో నిర్వహించిన ఈ సదస్సు కార్మికులకు వివిధ అంశాలపై అవగాహనను కలిగించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె. నరేందర్ రెడ్డి తెలిపారు. కార్మిక చట్టాలు, కనీస వేతనాల హక్కులు, బాల కార్మికుల నిషేధ చట్టం తదితర అంశాలపై పూర్తి సమాచారం అందజేశారు. న్యాయ సహాయం అవసరమైన సందర్భాల్లో ఆత్మవిశ్వా సంతో ముందుకు రావాలని కార్మికులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో చిలకలూరిపేట బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు జీవీహెచ్‌వీఎస్ ప్రసాద్, న్యాయవాదులు పి వెంకటేశ్వర్‌రావు, బి రాజేష్, పారాలీగల్ వాలంటీర్ జాషువా, ఏఎస్‌ఐ వెంగయ్య, నూలుమిల్లు జీఎం నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**

పిడుగురాళ్ల పట్టణంలోని జానపాడు రోడ్డు నందలి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారి జన్మదినం సందర్భంగా బుధవారం రోజు అమ్మవారు విశేష అలంకారంలో దర్శనమిచ్చారు. ఉదయం నుండి అమ్మవారి గుడి నుంచి శివాలయమునకు వెళ్లి మంచి తీర్థము తీసుకువచ్చి ఉత్సవిగ్రహమునకు అభిషేకం చేయటం జరిగింది. తదుపరి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలచే విశేష సామూహిక కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. సాయంత్రం అమ్మవారి గ్రామోత్సవం ఆర్యవైశ్య మహిళలచే కోలాటం వివిధ వాయిద్యాలు తో వైభవిభావోపేతంగా జరిగింది. తదుపరి సప్త హారతులు, వేద స్వస్తి తదుపరి పవళింపు సేవ కార్యక్రమం జరుగునున్నట్లు దేవస్థానం అధ్యక్షులు ఏలూరి చంద్ర శేఖర రావు తెలిపారు. భక్త మహాశయు లందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలియజేసారు.







# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు

**రెంటచింతల మేజర్ న్యూస్:**

రెంటచింతలలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఆలయ పూజారి శ్రీనివాస శర్మ నేతృత్వంలో సుప్రభాత సేవ లలిత విష్ణు సహస్ర పారాయణము మరియు 108 కలశాల తోటి భారీ ఊరేగింపు నిర్వహించారు.

ఊరేగింపు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# కిశోరి వికాసం సమ్మర్ క్యాంపులు

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాజ కుమారి**



నూజెండ్ల మేజర్ న్యూస్:- కిషోరి వికాసం ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా నూజెండ్ల మండలం ఐనవోలు గ్రామ సచివాలయంలో వేసవి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు, డాక్టర్ వహీదా రెహమాన్, ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎం.నాగరాజకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిషోరి వికాసం మే రెండో తారీకు నుండి జూన్ 10వ తారీఖు వరకు 15 నుంచి 18 సంవత్సరాల వయసు పిల్లలను సమూహాలుగా ఏర్పాటు చేసి రోజుకు ఒక టీం ప్రకారం వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంద న్నారు. బాలికల పోషణ గురించి, బాలికల రక్షణ గురించి, తదితర అంశాలపై వారికి శిక్షణ ఉంటుందన్నారు. బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ చదువుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ కార్యకర్తలు వివో ఏలు పి.భార్గవి,జ్యోతి,సురేష్,రమణ,నాగవేని,,మీరమ్మ,లక్ష్మీప్రియా,బీబులు,తిరుపతమ్మ, బాలికలు తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువ నేత జన్మదిన వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**

నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు కుమారుడు యువ నేత డా.చదలవాడ ఆదిత్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు, పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి డా.ఆదిత్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు యువత ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా యువ నేత ఆదిత్య మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు తమపై చూపిస్తున్న ప్రేమను ఎప్పటికి రుణపడి ఉంటాననన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుట్టుమిషన్ల శిక్షణ ద్వారా మహిళా ఆర్థిక ప్రగతికి బాటలు : చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్ :**

వినుకొండలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించిన జీవీ ఆంజనేయులుకూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుట్టుమిషన్ల శిక్షణ ద్వారా మహిళా ఆర్థికప్రగతికి బాటలు పడతాయన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అదే లక్ష్యంలో రూ.255 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా లక్షలమందికి మేలు జరగబోతుందన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 46వేలమందికి, ఆర్థికంగా వెనకబడిన ఇతర కులాల వారిలో 56వేల 700మందికి ప్రభుత్వం కుట్టు మిషన్ల శిక్షణ ప్రారంభిస్తోందని తెలిపారు. ఇందు కోసం రూ.255కోట్లు నిధులు కేటాయించిందన్నారు. వినుకొండలోని గుర్రం జాషువా కళా ప్రాంగణంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని బుధవారం చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ లాంఛనంగా ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన



ఆయన మహిళలు ఇంటివద్దనే ఉపాధి, ఆదాయం పొందేలా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంత గానో దోహదపడతాయన్నారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందడానికి సువర్ణావకాశమని అభిప్రాయపడ్డారు. వినుకొండలో బీసీ కార్పొరేషన్ ద్వారా 285మందికి మొదటి విడతలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 45 నుంచి 90 రోజుల పాటు ఈ శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ పొందిన వారందరికీ ప్రభుత్వఖర్చుతోనే కుట్టుమిషన్లు కొనిస్తామని తెలిపారు. తద్వారా మహిళలు ఇంటివద్ద నుంచే నెలకు రూ.5వేల నుంచి రూ.15 వేల వరకు ఆదాయంతో కుటుంబ పోషణలో పాలుపంచు కునే అవకాశం లభిస్తుందనిన పిల్లల్ని మంచి



చదువులు చదివించుకోగలుగుతారని తెలిపారు. శిక్షణ పొందినవారు ఆధునిక మోడళ్లను చేయ గలిగితే స్థానికంగా మంచి మార్కెట్ కూడా ఏర్పాటవుతుందన్నారు.

మహిళా సాధికారిత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఆలోచించి తీసుకుని వచ్చిన ఈ కార్యక్రమాన్ని మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఇలా అన్ని కార్పొరేషన్ల ద్వారా ఈ శిక్షణ కార్యక్రమాలు, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి రుణాలు లభిస్తాయన్నారు.

ఈ కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి, కమిషనర్ సుభాష్ చంద్రబోస్, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ఆంటీ సబటైజ్, లాడ్జిలు, వాహనాల తనిఖీ

**పల్నాడు జిల్లా, క్రైమ్ న్యూస్:**



ఈ రోజు సాయంత్రం 4 గంటల నుండి పల్నాడు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీ చేసిన రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, లాడ్జీలు వాహనాలు తనిఖీలు. పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఈరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి లాడ్జిలు మరియు వాహన తనిఖీలు, ఆంటీ సబ్టేజ్ గురించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మందు బాబులను హెచ్చరించారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా సాయంత్రం వేళ ప్రధాన రహదారులపై పోలీసు అధికారులు సిబ్బంది విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు,సిబ్బంది వారి స్టేషన్ పరిధిలో దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా ఖాళీ ప్రదేశాలు శివారు ప్రాంతాల్లోను, నగర శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించిన వారిపై పోలీసు అధికారులు,దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేస్తున్నారు.సాయంత్రం వేళ వాహన తనిఖీలు చేపట్టి పోలీసు అధికారులు, సిబ్బంది రహదారి భద్రత నిబంధనలను ఉల్లంఘించి వాహనాలు నడిపిన వాహనదారుల పై కేసులు నమోదు చేసారు.

# పారిశ్రామిక అభివృద్ధితోనే ఉపాధి..

**-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



వెల్దుర్తి, మేజర్ న్యూస్ : ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మాచర్ల రూరల్ మండలం, రాయవరం నందు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రియల్ పార్క్ శంకు స్థాపన కార్యక్రమం గురువారం జరగనున్న నేపథ్యంలో బుధ వారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాచర్ల నియోజకవర్గం పారిశ్రామికంగా పురోగతి సాధించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ఆయన అన్నారు. చిన్న తరహా ఎం.ఎస్.ఎం.ఈ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ఇండస్ట్రియల్ పార్కులో అతి తక్కువ ధరకు స్థలాలు కేటాయింపులుజరుగుతాయని, ఈ అవకాశాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే జూలకంటి భేటీలో ఏపీఐఐసి జోనల్ మేనేజర్ డా. ఎం. ఎల్ నరసింహారావు, డిప్యూటీ జోనల్ మేనేజర్ మధు, డిప్యూటీ జోనల్ మేనేజర్ కృష్ణమోహన్, టిడిపి నాయకులు లింగా రమేష్, తదితరులు ఉన్నారు.

# నాడు చప్పట్లు కొట్టారు... నేడు పొట్ట కొడుతున్నారు..

**అధికారుల తీరు నిరసిస్తూ కంచాలు మ్రోగిస్తూ జాతిపిత విగ్రహం చుట్టూ ప్రదక్షిణ చేసి నిరసన...**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**

కరోనా సమయంలో విశేష సేవలు అందించారంటూ నాటి ముఖ్యమంత్రి దగ్గర నుండి మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పొగడ్తలతో ముంచెత్తి చప్పట్లు కొట్టి ప్రోత్సహించారని అదే చేతులతో ఇప్పుడు మా పొట్ట కొడుతున్నారని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఆవేదన చెందుతున్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 49వ రోజుకు చేరుకుంది. బుధవారం కంచాలు మ్రోగిస్తూ అమ్మా జీతం, అయ్యా ఉద్యోగం అంటూ మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం జాతిపిత విగ్రహం చుట్టూ కంచాలు మ్రోగిస్తూ కార్మికులు తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, కార్యదర్శి అమరారపు సాల్మన్ లు మాట్లాడుతూ 6 ఏళ్ల నుండి విధులు నిర్వహిస్తున్న కార్మికులకు నెల మొత్తం పని చేసినా సగం రోజులకే వేతనాలు ఇస్తున్నారని మిగిలిన వేతనం ఎవరు కాజేస్తున్నారో తెలియకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ఆప్కాస్ లో ఉన్న మిగిలిన కార్మికులతో పాటు రూ 21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ ఉన్న కార్మికులను బదిలి కార్మికులు అనడం దుర్మార్గమన్నారు. వైసిపి హయాంలో తాము చేపట్టిన నిరసనలకు మద్దతు తెలిపిన ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్



చదలవాడ అరవింద బాబు తమ గోడు వినిపించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉంటే ఒకలా అధికారంలో ఉంటే మరోలా ప్రజా ప్రతినిధుల వ్యవహరిస్తున్న తీరు హేయమన్నారు. కార్మికులందరిని విధుల్లోకి తీసుకోవాలని ప్రయివేటు వ్యక్తులకు రోజుకు రూ 700/- ఇచ్చి పనులు చేయిస్తున్నారని అవే వేతనాలు తమకు ఇవ్వమని అడిగితే వివక్ష, నిర్లక్ష్య ధోరణి ఎందుకన్నారు. కార్మికులకు పనిభద్రత కల్పించాలని శ్రమ దోపిడిని ఆపాలని డిమాండ్ చేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు దిగివచ్చి సమస్యలు పరిష్క రించే వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు..

## అధికారుల సమన్వయమెక్కడ?

- ప్రతి వీధిలోనూ శానిటేషన్ సమస్య
- ప్రణాళిక లేకపోవడంతోనే ఇబ్బందులు
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- మున్సిపల్ కౌన్సిల్‌లో గళం విప్పిన తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరంలో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే నసీర్ గళం విప్పారు. బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తాను వార్డుల్లో పర్యటించినప్పుడు ప్రజలు స్వయంగా తెలియజేసిన సమస్యల పరిష్కారంపై చర్చించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అధికారుల మధ్య సమన్వయలోపం కారణంగా శానిటేషన్ సమస్య కనిపిస్తూనే ఉందన్నారు. డస్ట్ బిన్ల సేకరణ సక్రమంగా జరుగుతుందని, సరైన ప్రణాళిక ప్రకారం చెత్త సేకరణ లేకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సంగడిగుంట, ఐపీడీ కాలనీల్లో తనకు ఎదురైన శానిటేషన్ సమస్యలను ఉదహరించారు. అధికారుల పర్యవేక్షణ సక్రమంగా ఉంటేనే ఈ సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. నగరంలో బోర్ వెల్స్ వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట పెద్దవి ఏర్పాటు చేయాలని కోరారు. కొన్ని చోట్ల ప్రజలకు ఎదురవుతున్న తాగునీటి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో ఆప్కాస్ లో ఎటువంటి విధివిధానాలు లేకుండా నియామకాలు చేపట్టారని, ఇది నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని తెలిపారు. దీనిపై వెంటనే ఐదుగురు సభ్యుల కమిటీతో విచారణ చేపట్టాలని కోరారు. నగరంలో శానిటేషన్ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మారుమూల కాలనీల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు.

# ఆలయాలను సంరక్షించండి.. దేవాలయ భూములను కాపాడండి

- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించండి
- ఎండోమెంట్ అధికారులతో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

భారతదేశం వేదభూమి అని, ఆలయాల సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. బుధవారం స్థానిక దేవాదాయ శాఖ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాలయాల అభివృద్ధి, పునరుద్ధరణ కోసం రూ.134 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. దేవాలయాల భూముల రికార్డుల డిజిటలైజేషన్ పక్కాగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ఆక్రమణకు గురైన దేవాదాయ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఆదాయయంలేని దేవాలయాలు, వాటి పరిధిలో నిర్వహించే కళ్యాణ మండపాలు, సత్రాల అభివృద్ధికి సీఎస్ఆర్ ఫండ్స్ వినియోగిస్తామని చెప్పారు. తద్వారా భక్తులకు మెరుగైన సేవలందించే అవకాశం కలుగుతుందన్నారు. ఆలయాల జీర్ణోద్ధరణ ద్వారా ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక బాలాలయం నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. దేవాలయాల్లో భద్రతను పెంచడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, వేసవిలో మంచినీరు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేయాలని చెప్పారు.

# తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే చర్యలు : డీఈఓ సీవీ రేణుక

**"గుంటూరులో విచ్చలవిడిగా.. సమ్మర్ క్లాసులు" ప్రచురితమైన వార్తకు స్పందన**

**గుంటూరు మేజర్ న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన "గుంటూరులో విచ్చలవిడిగా.. సమ్మర్ క్లాసులు" అనుమతులు ఒకచోట.. క్లాసులు మరోచోట... అనుమతి లేకున్నా పాఠశాలల మాటున పలు రకాల వ్యాపారాలు, నిబంధనలను తుంగలో తొక్కుతున్న ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు, పట్టించుకొని జీ. ఎస్టీ, ఆదాయ పన్నుల శాఖ అధికారులు అను ప్రచురితమైన వార్త పై గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి, సి.వి. రేణుక విచారణకు ఆదేశించారు. ఈ మేరకు బుధవారం పద్ధతిగా ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులకు సమ్మర్ క్లాసులు, యూనిఫామ్, షూస్, టైలర్తో పాటు నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారని, విద్యాసంస్థల మాటున అదనపు వ్యాపారాలు చేస్తున్నారని వచ్చిన పత్రిక కథనాలపై కఠిన చర్యలు తీసుకోబోతున్నట్లుగా



ఎవరైన వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే అవి రుజువైతే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పత్రికా కథనాలను ఆధారంగా చేసుకుని జిల్లా ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారుల ద్వారా తనిఖీలు చేప్పటి నివేదికలను తెప్పించడం జరుగుతుందని డి ఈ ఓ. సి.వి. రేణుక తెలిపారు. నివేదికల ఆధారంగా తగు చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) - బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు - గుంటూరు జిల్లా ఇన్‌చార్జి - సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) - స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు - సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి - సెల్ : 9030880455
జి.హిరణ్మాయి(కన్నల్) - నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి - దాచేపల్లి రిపోర్టర్ - సెల్ : 9963343327
శేషగిరి రాజు - మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి - సెల్ : 8341408201
వై.ఏసుబాబు - గురజాల ఆర్సీ ఇన్‌చార్జి - సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు - సత్తెనపల్లి రిపోర్టర్ - సెల్ : 9866246951
చెవుల రంగారావు - మెడికల్ రిపోర్టర్, గుంటూరు - సెల్ : 9490544635
యం.కృష్ణ - మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి - సెల్ : 9393309149
వి.రవికుమార్ - తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి - సెల్ : 99083 38200
డి. చైతన్య - వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి - సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ - చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి - సెల్ : 99493352147
జి.ఏలియా - ముప్పాళ్ళ రిపోర్టర్ - సెల్ : 9392231959
బి.సాంబశివరావు - రాజుపాలెం రిపోర్టర్ - సెల్ : 9949382676
రమేష్ - దుగ్గిరాల రిపోర్టర్ - సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు - పెదకాకాని రిపోర్టర్ - సెల్ : 9948175840
కె.నాగరాజు - రిపోర్టర్, గుంటూరు - సెల్ : 7799881000
డి.రమేష్ - ఈపూరు రిపోర్టర్ - సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ - నూజెండ్ల రిపోర్టర్ - సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ - శావల్యాపురం రిపోర్టర్ - సెల్ : 7989434737
అక్కిరెడ్డి - నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ - సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ - రెంటచింతల రిపోర్టర్ - సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి - బొల్లాపల్లి రిపోర్టర్ - సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు - దుర్గి రిపోర్టర్ - సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ - వెల్దుర్తి రిపోర్టర్ - సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ - గుంటూరు రిపోర్టర్ - సెల్ : 9440822538
షేక్ నాగూర్ - నకరికల్లు రిపోర్టర్ - సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు - మాచవరం రిపోర్టర్ - సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ - గుంటూరు సిటీ రిపోర్టర్ - సెల్ : 8125309319
పి.ఆనంద్ - వినుకొండ రూరల్ రిపోర్టర్ - సెల్ : 8125125239
జి.బాలాజీ - తాడికొండ రిపోర్టర్ - సెల్ : 9603424824
రమేష్ - నరసరావుపేట రూరల్ రిపోర్టర్ - సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు - గుంటూరు రిపోర్టర్ - సెల్ : 7396234032
డి.మల్లికార్జునరావు - యడ్లపాడు రిపోర్టర్ - సెల్ : 8309237441

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.